RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 23 బుధవారం సంపుటి : 29 సంచిక : 93


2లో

## వివాహ మహోత్సవం లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా, జంకె

## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్22): పట్టణంలోని ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఆవరణలో డిపోకు నూతనంగా కేటాయించిన బస్సులను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మొదటగా టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేశారు. పచ్చజెండా ఊపి, మూడు నూతన ఆర్టీసి బస్సులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం 3 నూతన ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగింది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రయాణికుల 2లో

### బ్రహ్మోత్సవాల విజయవంతానికి

## కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు



– నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉమ్మడి కాశీనాథ్

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22): పట్టణంలో వెలసిన ప్రతి ఇంటి ఇలవేల్పు అయినటు వంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల విజయవంతంకి కృషి చేసిన ప్రతి ఒక్కరికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉమ్మడి కాశీనాథ్ ధన్యవాదాలు తెలిపారు.పట్టణంలో వివిధ శాఖల సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా నిద్రాహారాలు మాని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ శక్తికి మించి సేవలందింవారని అన్నారు. ముఖ్యంగా పట్టణంలోని పోలీస్ శాఖ వారు శాంతి భద్రతలకు ఎటువంటి నష్టం జరగకుండా,ట్రాఫిక్ అంతరాయం జరగకుండా పర్యవేక్షించిన డీఎస్పీ యు.నాగరాజు, సిఐ పి సుబ్బారావు , ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్ లకు,ఇతర ప్రాంతాల నుండి వచ్చి బందోబస్త నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, జనసేన పార్టీ తరుపున మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే మార్కాపురం మున్సిపల్ శాఖ శానిటరీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, స్వచ్ఛందంగా, అన్న వితరణ, ఫలహారాలు, మజ్జిగ ప్యాకెట్లు సకాలంలో ప్రజలకు అందించి తోడ్పడిన ప్రతి ఒక్క దాతకు ఇమ్మడి కాశీనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీని బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి



– నియోజకవర్గ ఇంచార్జి పి వి కృష్ణారావు


2లో

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను అద్భుతంగా నిర్వహించారు

### – వివిధ శాఖల అధికారులను అభినందించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 22): పట్టణ, పరిసర ప్రాంతాల ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు నాలుగు మాడవీధులను పరిశుభ్రంగా ఉంచిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిణించిన మున్సిపల్ అధికారులను, విద్యుత్ శాఖ అధికారులను , పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, పట్టణ ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, అధికారులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మార్కాపురం పరిసర ప్రాంతం చుట్టుపక్కల నుండి వచ్చినటువంటి వేలాది మంది భక్తులు జై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అనే నామస్మరణలో పరవశించి పోయారు. వచ్చినటు వంటి భక్తులకి అన్న వితరణ, మజ్జిగ,మంచినీళ్లు ఏర్పాట్లు చేసిన దాతలు అందరికీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## వివాహ మహోత్సవం లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా, జంకె

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 22): పట్టణంలోని విశ్వనాధపురం నందు తూగుట్ల లక్ష్మీ నరసారెడ్డి,సుమతి ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూ వరులు భువన చంద్రిక, నాగార్జునరెడ్డి లను గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రాజేశ్వరరావు, పోరెడ్డి చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

సౌకర్యార్ధం ఆర్టీసీ బస్సులను అన్నీ రూట్లకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్, సిబ్బందితో కలిసి గిద్దలూరు డిపో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఆర్టీసీ డీఎం చంద్రశేఖర్, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు,ఆర్టీసీ సిబ్బంది పాల్గోన్నారు.

## బీజేపీని బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి

మొదటి పేజి తరువాయి

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22): క్రియాశీలక నాయకులందరూ బీజేపీని గ్రామ స్థాయి,బూత్ స్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పి.వి కృష్ణారావు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశం మంగళవారం మార్కాపురం దోర్నాల బస్టాండ్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పి వి కృష్ణారావు మాట్లాడుతూ రాబోవుస్థానిక సంస్థల ఎన్నికల నాటికి స్థానిక సంస్థల్లో బిజెపి ప్రజా ప్రతినిధులు ఉండేటట్లుగా అందరము కలిసికట్టుగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని కార్యకర్తలనుఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ సరోజిని, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ, ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా, అసెంబ్లీ కో కన్వీనర్ డి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య, ఎస్ ప్రవీణ్,పట్టణ అధ్యక్షులు పి.ఆంజనేయులు, డాక్టర్ ఎన్ కిరణ్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు,ప్రసాదు, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి , పి.కామేశ్వర రావు పాల్గొన్నారు.

పంతులు
మెన్స్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డాక్టర్ మొర్రి.పిచ్చయ్యకు ఆహ్వానం

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్22): ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోస్వామి కళ్యాణ మండపంలో మే నెల 11,12 తేదీలల్లో రెండు రోజులపాటు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు నిర్వహించనున్నారు. శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంబరాలకు గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పనిచేస్తున్న ప్రముఖ రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు ఆహ్వానం అందింది. ఈ బృహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొనడానికి అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

## ఆసుపత్రి భవనం పై నుండి దూకి వృద్ధుడి ఆత్మహత్య



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్ 22):సాధువుగా మారిన వృద్ధుడు జీవితంపై విరక్తిచెంది ఆసుపత్రి భవనం నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాలలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు సాధువుగా భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సాయికుమార్ (63) రెండు రోజుల కిందట ఆటో ఢీకొంది దీంతో సాధువును స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. అయితే జీవితం మీద విరక్తి చెందిన సాయికుమార్ ఆసుపత్రి మొదటి అంతస్తు పైకెక్కి అక్కడి నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందే తాను ఆత్మహత్య చేసుకుంటానని వైద్యశాలలోని సాటి రోగులతో చెప్పినట్లు తెలిసింది. సాధువు సాయికుమార్ బెంగళూరుకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సాధువు ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రగ్బీ క్రీడలకు ఎంపికైన పాండు నాయక్ కు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్22):అస్సాం రాష్ట్రంలోని డిస్పూర్ పట్టణంలో లో ఈనెల 25 నుండి 30 వ తేదీ వరకు జరగనున్న రగ్బీ నేషనల్స్ క్రీడలకు ప్రకాశం జిల్లా నుండి ఎంపికైన గిద్దలూరు మండలం, వెల్లుపల్లె గ్రామానికి చెందిన కీ. శేజరుబుల రమణ నాయక్ కుమారుడు పాండు రంగ నాయక్ మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి యువకుడిని అభినందించి భవిష్యత్తులో క్రీడల్లో రాణించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అస్సాం రాష్ట్రంలో జరిగే క్రీడల్లో పాల్గోనేందుకు ప్రోత్సాహకంగా రూ. 25000 ఆర్థిక సహాయం అందచేశారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభ కనపరచి, గ్రామానికి, నియోజకవర్గానికి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొని రావాలని యువకునికి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వెల్లుపల్లె గ్రామ నాయకులు బద్రి గోపాల్ రెడ్డి, కంకర వెంకట రెడ్డి, కంకర రామశంకర్ రెడ్డి, సుగాలివెంకటేశ్వర నాయక్, దొంతర రామయ్య, తిరుపతయ్య, రంగస్వామి పాల్గోన్నారు.

## ఘనంగా లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం




అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్22): మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం జరిగినది.బడి ఈడు పిల్లల నమోదు,ప్రత్యేక ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. 100శాతం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల బంగారు బాల్యం,బంగారు భవితకు, చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో కరపత్రాలతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.పిల్లల ప్రోగ్రెస్ కార్డ్స్ ను తల్లితండ్రులకు అందచేసి విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేస్తున్నట్లు విద్యార్థులకు,తల్లితండ్రులకు తెలియచేసి నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి, సహా ఉపాధ్యాయులు షేక్. షెక్షావలి ,విద్యార్థులు,తల్లితండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లో ప్రధానోపాధ్యాయులదే కీలకపాత్ర





### - ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22):ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ తెలిపారు.శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలో పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సభ్యులు.. ఉపాధ్యాయులు.. సిబ్బంది.. పూర్వ విద్యార్థుల సహకారంతో.. అందరినీ సమన్వయం చేసుకుంటూ..పిపాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా తమ తమ పరిధిలోని గృహాలను సందర్శించి..విద్యార్థుల తలిదండ్రులకు పాఠశాల వసతులు,వనరులు.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.. నాణ్యమైన విద్య ఇత్యాది అంశాలను వివరించి..నమోదును పెంచాలని కోరారు. ఒక టార్గెట్ ను ఏర్పాటు చేసుకుని సదరు టార్గెట్ ను అందిపుచ్చుకొనేలా కృషి చేయాలని.. అలాగే.. తమ క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ.. ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు నూరు శాతం పై తరగతులలో చదువుకొనసాగేలా..100% ట్రాన్సిషన్ జరిగేలా ..ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.రానున్న విద్యా సంవత్సరం లో పాఠశాలలో ప్రవేశించిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నూతనంగా ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్న ప్రభుత్వ ప్రకటన గురించి విస్తృత ప్రచారం చేసి.. నిరుద్యోగులకు చక్కటి మార్గదర్శనం చేయాలని సూచించారు.ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల వివరాలు సేకరించి. ధ్రువీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మే నెలలో రిటైర్మెంట్ కానున్న మార్కాపురం ఉపవిద్యాశాఖా అధికారి బి.శామ్యూల్ జాన్..మరో ముఖ్య అతిథి ఒంగోలు ఉపవిద్యాశాఖ అధికారి ఎ.చంద్రమౌళీశ్వర్, ఏప్రిల్.. మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న ప్రధానోపాధ్యాయులు కె.కాశయ్య..కె.తిరుపతి రెడ్డి.. డి.గురుస్వామి.. సుబ్రహ్మణ్యం.. డి.వరలక్ష్మి తదితరులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి.. డివిజన్ పరిధిలోని ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు.. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ప్రమాద బీమా



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం
- ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు
- కూలీల వివరాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకులో నమోదు చేయించాలి

అగ్నిన్యూస్,అమరావతి(ఏప్రిల్22):రాష్ట్రం లోని ఉపాధి కూలీలందరికీ ప్రమాదబీమా కల్పించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. ఇటీవల మొగల్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు చనిపోయినపుడు వారికి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందని పరిస్థితి ఏర్పడింది. అలాంటి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే 1.20 కోట్ల మంది ఉపాధి కూలీలను ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కిందకు తీసుకురావాలని నిర్ణయించారు. ఆ మేరకు పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ఆదేశాలిచ్చారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బ్యాంకుల్లో నమోదు చేయించేలా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో కమిషనర్ సోమవారం అన్ని జిల్లాల డ్వామా పీడీలతో మాట్లాడారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## నాటుసారా గంజాయి పై ఉక్కుపాదం మోపాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22): నాటుసారా గంజాయి పై ఉక్కుపాదం మోపాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం మార్కాపురంలో నాటు సారా నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 పై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం ఎక్సైజ్ సబ్ డివిజన్ పరిధిలోని మార్కాపురం, కంభం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ఎక్సైజ్ స్టేషన్లో సీఐలతో నాటు సారా, గాంజా, సుంకం చెల్లించని మద్యం మొదలైన వాటిపై సమీక్ష చేసి నాటు సారా తయారు చేసే, గంజాయి అమ్మే వారిపై కఠినమైన చర్యలు తీసుకోని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నాటు సారా, గంజాయి కేసుల్లో పదేపదే అరెస్ట్ అయిన వారిపై పి డి యాక్ట్ కూడా నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో డిప్యూటీ కమిషనర్ ఒంగోలు హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ ( ఎన్ఫోర్స్మెంట్ ), ఒంగోలు కే.విజయ, ఎస్ టి ఎఫ్ అసిస్టెంట్ కమిషనర్, మంగళగిరి సుధాకర్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజముద్దీన్, ఒంగోలు,మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు మార్కాపురం ఎక్సైజ్ సబ్ డివిజన్లోని అందరూ సిఐలు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



### 25 రోజుల హుండీ ఆదాయం రూ.7,68,597 లు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22): పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఆర్.రమణమ్మ శ్రీశైల దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ల పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో స్వామి హుండీ ఆదాయం 25 రోజులకు గాను 7 లక్ష ల 68 వేల 597రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారిగొలమారి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అదేవిధంగా అన్ని శాఖల అధికారులు,పట్టణ ప్రముఖులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ కోయ శాఖ మహాసభ




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22):అట్టడుగు వర్గాలకు, కష్టజీవులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న పార్టీ సిపిఐ అని నియోజకవర్గ ఆ పార్టీ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు. ఆ పార్టీ కోయ శాఖ మహాసభ మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య కాలనీలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నాసరయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో కార్మిక, కర్షక, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ అనేక దశాబ్దాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. పట్టణంలో పూల సుబ్బయ్య కాలనీ, బీసీ కాలనీ, బాపూజీ తదితర ప్రాంతాల్లో కాలనీలు ఏర్పాటులో సిపిఐ కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. జూలైలో దర్శిలో జరుగు జిల్లా మహాసభ,ఆగస్టులో ఒంగోలులో జరుగు రాష్ట్ర పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పట్టణంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న 32 కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్న ఏఐటియుసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సిపిఐ పార్టీ ఆశయాలను, లక్ష్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని, సభ్యత్వాన్ని పెంపొందించాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మహసభను కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పట్టణంలో 35 వార్డులో పార్టీ శాఖలను విస్తరించాలని, అందుకు అనుగుణంగా ఎల్ర్పణాళికతో ముందుకు వళ్లాలని కోరారు. ఈ మహాసభలో పార్టీ నాయకులు ఈ నరసింహ, జి అల్లూరయ్య, డి అల్లూరయ్య, సిద్ధాంతి పెద్దన్న, వెంకటయ్య, మేస్త్రి జి అల్లూరయ్య లు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఆనంద స్వాగతం: యంఇఓలు





అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్22):మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరోగతి లో చేర్చేందుకు పట్టణం లోని సి.పాలెం, బీసీ స్కూలు, మొగుళ్లపల్లి (యం) పాఠశాలలనుంచి సుమారు 25 మంది విద్యార్థులు వారితల్లిదండ్రులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయుల తో కలసి రావటం జరిగిందని యంఇఓ ఆంజనేయులు తెలిపారు. వై పాలెం జడ్ పి పాఠశాల సిబ్బంది నూతన ఆరోతరగతి విద్యార్థులకు స్వీట్స్ ఇచ్చి ఆనంద స్వాగతం పలుకగా చిన్నారులు పాఠశాలలో ఉత్సాహంగా ఆనందంగా గడిపారు. ఐ ఎఫ్ పి ల ద్వారా పాఠ్యాంశాల బోధన ఎలా ఉంటుందో టీచర్లు వివరించారు. ప్రభుత్వం విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఆదేశాల నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఒక పండుగ వాతావరణం లో విద్యార్థులను ఈ విధంగా చేర్చటం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి, అంకిత భావంతో అందరూ పనిచేసి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇంటింటికి తిరిగి అంగన్ వాడీ కార్యకర్తలతో సమన్వయంతో ప్రతీ పాఠశాలలో కూడా 5 సం. నిండిన వారందరినీ ఒకటో తరగతిలో చేర్చుకోవటం అభినందనీయమన్నారు. యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ 24 నుండి పాఠశాలకు వేసవి సెలవులు ఇవ్వనున్న సందర్భంగా 5 సం. నిండిన వారందరినీ ప్రాథమిక పాఠశాలలోనూ , 6 వ తరగతి పూర్తయిన వారిని ఉన్నత పాఠశాలలోనూ 100 శాతం చేరేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని యంఇఓ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నాగరాణితో పాటు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జే.వెంకటేశ్వర్లు,కృష్ణారావు, లక్ష్మి, నంద గోపాల్, శేషా రావు, జేమ్స్ పాల్, సాదిక్, బాలి బాయి, శ్రీకాంత్,సి ఆర్ యం టీ కోటేశ్వరరావు,ఇతర ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీలో పర్యటించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్

## - స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర నాయకులు





(అగ్ని ప్రతినిధి,విజయవాడ)

కేంద్ర విద్యుత్ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ , మహారాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మేఘనా దీపక్ సాకోర్ లు రాష్ట్ర పర్యటనలో బాగంగా సోమవారం రాత్రి విజయవాడ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నోవాటెల్ హెూటల్ కు చేరుకున్న వారికి బీజేపీ ప్రోటోకాల్ ఇంఛార్జి పీయూష్ దేశాయ్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి లు కేంద్ర, మహారాష్ట్ర మంత్రులకు బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. తమ పర్యటనలో బాగంగా వారు ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారధి పార్టీ ఇంఛార్జి కిలారు దిలీప్ తోపాటుగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అలాగే పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వారు నగరంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకొని పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీపాద యశో నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంతో పరుగెడుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఏపీకి నిధులు వరదలా ప్రవహిస్తున్నాయని అన్నారు. ఆలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ వేగవంతంగా పటిష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకిలారు దిలీప్, బిజెపి ప్రోటోకాల్ ఇంఛార్జి పీయూష్, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, బిజెపి సోషల్ మీడియా రాష్ట్ర సభ్యులు సంజయ్, పోతిరెడ్డి వెంకట్ ,మహిళా మోర్చా నేతలు బొమ్మ దేవర రత్నకుమారి, విజయశాంతి , పాలడుగు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు సొంతంగా బ్యాంక్ లావాదేవీలకు అనుమతి




(అగ్ని ప్రతినిధి, విజయవాడ)మైనర్లకు సొంతంగా బ్యాంక్ లావాదేవీలు నిర్వహించుకునేలా ఆర్బీఐ అనుమతి ఇచ్చింది. ఇప్పటివరకు మైనర్ ఖాతాల నిర్వహణకు గార్డియన్ అవసరం ఉండేది. కానీ ఆర్ బి ఐ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పదేళ్ల పైబడిన పిల్లలు సేవింగ్స్, టర్మ్ డిపాజిట్ అకౌంట్లు స్వతంత్రంగా నిర్వహించు కోవచ్చు. అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏ టి యం, చెక్‌బుక్ సౌకర్యాలు కూడా అందుబాటు లోకి రానున్నాయి. ఈ నూతన నియమాలు జూలై 1, 2025 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇది చిన్నారుల ఆర్థిక అవగాహనను పెంపొందించేందుకు తోడ్పడన్నాయి.






## అశ్వవాహనంపై రంగనాయక స్వామి అలంకారంలో చెన్నకేశవుడు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్22): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామి వారు అశ్వ వాహనంపై శ్రీ రంగనాయక స్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఉత్సవం ఉభయ దాతగా జట ప్రోలు దక్షిణామూర్తి శర్మ వ్యవహరించారు. స్వామివారిని ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం అశ్వవాహనం పై రంగనాయక స్వామి అలంకారంలో కొలువురిన స్వామివారికి పట్టణంలోని నాలుగు మాడవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వాహన సేవ ఏర్పాట్లను ఆలయ ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, దేవస్థానం అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఏపీలో వడదెబ్బతో మరణించిన వారికి రూ.4 లక్షల నష్టపరిహారం

– హోంమంత్రి అనిత



(అగ్ని ప్రతినిధి,అమరావతి)

ఏపీలో వడగాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. మంగళవారం సీడీఎంఏ అధికారులతో మంత్రి అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఎండలు, వడగాల్పులపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీడీఎంఏ డైరెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నామని, వంద రోజుల యాక్షన్ ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)